

రవిచిత్ర ఫిలిమ్స్ సమర్పించు
పగసాధిస్తా
నిర్మాత
వై.వి.రావ్
దర్శకత్వం: కె.వి.యస్. కుటుంబరావు
ఆంధ్ర: పూర్ణా
మైసూరు: సుధా చిత్ర

తారాగణం

కృష్ణ	విజయనిర్మల
సత్యనారాయణ	విజయలలిత
ప్రభాకరరెడ్డి	మణిమాల
రాజబాబు	సంధ్యారాణి
త్యాగరాజు	అనిత
మోతుకూరి సత్యం	విజయభాను
బొడ్డపాటి	ఛాయాదేవి
మాష్టర్ రాము	జ్యోతిలక్ష్మి

★

నేపథ్య గాయకులు

పి. సుశీల, యస్. జానకి, స్వర్ణలత

వసంత, పిఠాపురం నాగేశ్వరరావు.

★

నిర్మాత :

శ్రీ వై. వి. రావ్

దర్శకత్వం :

శ్రీ కె. వి. ఎస్. కుటుంబరావు

"పగ సాధిస్తా"

కథా సంగ్రహం :

శాంత లాంటి ఇల్లాలు అందరికీ ఉండదు. నా అదృష్టం కొద్దీ ఆమె నా భార్య అయింది. మా దాంపత్యం ఫలించి, రత్నంలాంటి బాబు పుట్టాడు. ఒకప్పుడు అగ్నిప్రమాదంలో చిక్కుకున్న నా భార్యబిడ్డల్ని చలపతి రక్షించాడు. అంచేతనే అతన్ని ప్రాణ స్నేహితుడిగా భావించి, అతనితో తిరిగాను.

ఒకనాడు అతనితో వెళ్ళినప్పుడు, అతనొక పెద్దదొంగ అని తెలిసింది. దొంగతనం చేసొచ్చి కార్లో ఎక్కి, త్వరగా పోనివ్వమన్నాడు. వెనక పోలీసులు తరుముకొస్తున్నారు. అప్పుడు న్యాయంగా అతన్ని నేను పోలీసులకు పట్టివ్వాలి. కాని కృతజ్ఞత గల స్నేహితుడిగా. ఆపని చెయ్యలేక పోయాను. అతను పారిపోవడానికి అవకాశమిచ్చి, అతనికి బదులు నేను జైలుకెళ్ళాను. జైలునుంచి నేను తిరిగి వచ్చేవరకూ, నా శాంతనూ బాబునూ కాపాడతానని నాకు చలపతి ప్రమాణం చేశాడు.

కొన్ని సంవత్సరాల తరువాత నేను విడుదలై ఇంటికివచ్చి చూస్తే. నా శాంతలేదు, బాబు కనిపించలేదు. కాపాడతానని ప్రమాణం చేసిన చలపతే, శాంత చావుకూ, బాబు దూరం కావటానికి కారణమనీ, అతని పశుత్వాన్నించి తప్పించుకునే ప్రయత్నంలోనే శాంత మరణించిందనీ తెలిసింది.

నాగుండెల్లో రగిలింది పగ. ఆ పగ సాధించాలి: అప్పుడే. నా ఆత్మకు కాదు.... నా శాంత ఆత్మకు శాంతి.

చలపతిని వెతుక్కుంటూ బయల్దేరాను. చక్రవర్తి అనే పేరుగల ఒక జమీందారు ఎస్టేటులో, సూపర్ వైజరుగా చేరాను. అక్కడ

'రవీ' అనే కుర్రాడు నాకు పరిచయ మయ్యాడు. అతను డాక్టర్ రంగా వారిగారబ్బాయిట. అతని స్నేహంలో నాకు కొంత మనశ్శాంతి కనిపించింది. ఎప్పుడూ నావెంట తిరిగేవాడు. ఆ ఎసేటులో పనిచేసే నిరుపేదలైన కూలీల్లో మానవత్వం వాళ్ళమీద అజమాయిషీచేసే రాంబాబులో రాక్ష సత్వం రెండూ చూశాను. కూలీలకు చేతైన సాయం చేస్తూ వాళ్ళ ప్రేమను పంచు కున్నాను. ఒక సారి గుర్రం మీదినించి పడిపోబోతున్న చక్రవర్తిగారి చెల్లెల్ని రక్షించాను. ఆమె పేరు రాధ. ఆరోజునుంచి మా ఇద్దరికీ పరిచయం ఏర్పడింది. ఆ పరిచయాన్ని ప్రేమగా మార్చాలని రాధ ప్రయత్నించేది. కాని నేను ఆమెను తప్పించుకు తిరిగేవాణ్ణి. నన్ను ప్రియుడిగా ఎన్నుకుంటున్న ఆమె అమాయకత్వానికి మనసులోనే నవ్వు కునేవాణ్ణి.

ఉన్నట్టుండి ఎస్టేటు కూలీ జానకి కనిపించకుండా పోయింది. నలు గురూ నాలుగు విధాలుగా అనుకున్నారు. నిజం ఎవ్వరికి తెలియలేదు. అక్కడే కూలీగా ఉంటున్న మూగపిల్ల మీనా, జానకీ ఎంతో స్నేహంగా ఉండేవారు. వాళ్ళిద్దరూ నాకు స్వంత చెల్లెళ్ళతో సమానం.

ఒక రోజు, రవీ నేనూ షికారు వెళ్ళినప్పుడు, రవీ పెంపుడు కుక్క జిమ్మీ ద్వారా, మారుమూల పాతిపెట్టిన జానకిశవం బయటపడింది, ఆ జిమ్మీ హంతకుణ్ణి పసిగట్టి, నాకు చూపించింది, వాడెవడో కాదు రాం బాబు. ఆరోజు రాంబాబు నిజంగా నాచేతుల్లో చచ్చిపోయుండేవాడు కానీ, మీనా అడ్డువచ్చింది. అతను పారిపోయాడు. మీనా, రాంబాబు కామవాం ఛకుబలై, తల్లి కాబో తున్నదని అప్పుడే తెలిసింది. ఆవేశంతో కూలీలను వెంట బెట్టుకొని రాంబాబు సంగతి చక్రవర్తిగారికి చెప్పాలని బయల్దే రాను. ఇంతలో రాంబాబే చక్రవర్తిని వెంటబెట్టుకుని అక్కడికి వచ్చాడు. ఆ చక్రవర్తి ఎవరో కాదు. చలపతే. నేనతని మీద దూకబోయేలోగా దూరంగా రవి కేక వినిపించింది. రవి ఒక సొరంగంలో పడాడు. నేను వెళ్ళి

ఆ ప్రమాదంనించి, రవిని తప్పించేలోగా, చక్రవర్తి తప్పించు కున్నాడు. కాని ఆ రాత్రి అతన్ని చంపడానికి అతని గదికి వెళ్ళాను. తీరా చంప బోయేటప్పుడు, నా బాబు తనదగ్గరే ఉన్నాడని చెప్పాడు. మరు రాత్రికి, పాడుబడిన దేవాలయం దగ్గరికి వస్తే ఇస్తానన్నాడు. ఆలోచించాను. కనీసం, నాబిడ్డయినా, నాకు దక్కుతాడని, అప్పటికి చక్రవర్తిని వదిలేసి ఆ మర్నాడు రాత్రి దేవాలయం దగ్గరికి వెళ్ళాను. అక్కడ. చక్రవర్తి కనిపించలేదు. ఎవరో నలుగురు దుర్మార్గులు నన్ను చంపడానికి ప్రయత్నించి, వాళ్ళేచనిపోయారు. ఆ మర్నాడే, రాధకు నా కధంతా చెప్పాను. నేను పగబట్టింది, చంపబోయేదీ తన అన్నయ్యనేనని, తెలిసి రాధ భోరున ఏడుస్తూ తన అన్నయ్య అలాంటివాడు కాదంటూ, వెళ్ళిపోయింది. ఇంతలో డాక్టర్ రంగాచారివల్ల నా బిడ్డ, రవేననీ, చిన్నప్పుడు తెచ్చి పెంచిన నౌకరు తానేనని, అతనేమైనాడో కనిపించడం లేదనీ చెప్పాడు. వెంటనే నా అనుమానం చక్రవర్తి మీదికిపోయింది. ఈసారి, అతన్నిఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణాలతో వదలకూడదనీ, నా రవిని దక్కించుకోవాలనీ, బయల్దేరాను. దార్లో చక్రవర్తే ఎదురైనాడు. మా ఇద్దరిమధ్య పోట్లాట జరిగింది. చివరికి అతన్ని చంపబోతుండగా రాధ వచ్చింది. నేననుకునే చలపతి వాళ్ళన్నయ్య కాదనీ, అదే పోలికగల మనిషి వేరే ఉన్నాడనీ, మా యిద్దర్నీ వెంట బెట్టుకుని ఒక ఇంటికి తీసికెళ్ళింది.

ఆ తరవాత ఆమె చెప్పినట్లు సరిగ్గా చక్రవర్తిలాగే ఉన్న మరో వ్యక్తి కనిపించాడు. ఎవరతను? వీళ్ళిదరిలో నాకు ద్రోహం చేసిన చలపతి ఎవరు? ఎలా తెలుసుకున్నాను. ఆ నాడు పాడుపడ దేవాలయం దగ్గర, నన్ను చంపడానికి ప్రయత్నించిన నలుగురూ ఎవరు? వాళ్ళకీ, వీళ్ళకీ ఏమిటి సంబంధం? నా పగ, నేనెలా సాధించాను? నా రవి నాకు దొరికాడా? రాధ ప్రేమకు పర్యవసానం ఏమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానాలు, వెడితెరమీద తెలుసుకోండి.

మీ

వేణుగోపాల్.

పాటలు

పాట 1

రచన : దాశరథి

పాడినవారు : పి. సుశీల

పల్లవి :

శాంత : చిట్టి చిట్టి పాపా!

నా చిన్నారి పాపా!

చందమామ కంటే

నా అందాలా పాపా!

పొద్దాయె నిదురించరా

కన్నా! కలలందు విహరించరా!!

లాలీ .... లాలీ .... లాలీ .... జో లాలీ

1 వ చరణం : ముద్దు ముద్దు మాటలతో

మురిపాలు పంచాలి

ముసి ముసి నవ్వులతో మురిపాలు పంచాలి

ఆటలతో — నీ

పాటలతో

అందరి అనురాగం పొందాలి

నీవు! కలకాలం వెలగాలిరా ॥చిట్టి॥

2 వ చ. : యెన్నో మమతలతో

మీ నాన్న వస్తారు

యెంతో విలువైన

కానుకలే తెస్తారు

నను చూసీ .... ఊహూ

నిను చూసీ .... ఊ

ఆనందంలో మైమరిచేరు
నన్ను .... ఊహు
నిన్నే ముద్దులతో ముంచేరురా ॥చిట్టి॥

పాట 2 రచన : ఆరుద్ర

KISS

పాడినవారు : యస్. జానకి

పల్లవి : క్లారా : నే ముద్దాడనా !
నీ తమి తీర్చనా !
కోరే నిషాలో, కులికే మజాలు
ఈ ముద్దులో ఉన్నవి ॥నే॥

1 వ చ. : నేడు ఏకాంత వేళ
తోడు ఈ కాంత లేదా
అమర లోకాలలో
సౌఖ్యము, ఇదే, ఇదే ॥నే॥

2 వ చ. : రేయి తెలవార రాదు
హాయిలో హద్దు లేదు
రాగ భోగాలలో
సారము ఇదే, ఇదే ॥నే॥

పాట 3 రచన : వీటూరి
పాడినవారు : పి. సుశీల

పల్లవి : రాధ : ఈ బిగువా! ఈ తగవా
కొత్తది కాదయ్యా !

మగువల మనసూ – తెలియగ లేరు

అమ్మో ! రామయ్యో !

1 వ చ. : పలచీ – పిలిచే
పనితే – లోకువా
కసరీ – విసిరే
మగువే – మక్కువా?
ఇది మరియాదా ?
మార్పేరాదా ....?
ఆడది అంటే మీ మగవారికి
అర్థం కాలేదా ! ॥ ఈ బిగువూ॥

2 వ చ. : కదిలే – కనులే
కథలే – చెబుతాయి !
వయసూ – వలపూ
వరసే – కలిపాయి !
చేయీ .... చేయీ
కలిపితే హాయీ!
మనసుకు నచ్చిన మనుగడ కంటె
మధురం లేదోయీ! ॥ఈ బిగువూ॥
లాలల్లా ల లల్లా లల్లల్లా లాల్లా

పాట 4

రచన : అప్పలాచార్య
పాడినవారు : పిఠాపురం, నాగేశ్వరరావు,
స్వర్ణలత, వసంత

రీటా : ఓ .... మై డార్లింగ్
నన్ను విడచీ పోతున్నావా
ఆచారి బావా! అందల బావా !! ॥నన్ను॥

రంగాచారి : మిన్ను విరిగి కూలినా
ఆ సూర్య చంద్రులు రాలినా
తాయారు భోరున ఏడ్చిన
నా వీపు ధమ ధమ మ్రోగినా

రీటా : నన్నూ విడచీ! కదలకురా! వదలకురా!

రంగాచారి : ఉహూం !

రీటా : నిజమా ?

రంగాచారి : నిజమే !

రంగాచారి : ప్రేమ ఇలా, ఉండాలీ
జీవితమే పండాలీ !!
పగలూ రాత్రి ఏకం కా..
ఓఓఓఓ ఏకం కావాలీ

తాయారు : ఏయ్! ఎక్కడికి ఎక్కడికి
ఎక్కడికి ఎక్కడికి ఎక్కడికి ఎక్కావ్‌రా!
ఎక్కడికి ఎక్కావ్‌రా!
టక్కరి మామయ్యా !

తయారు : ఆరడజను పిల్లల్ని పుట్టించావోయ్ పద్దంటూ

ఆచారి : తందానా !

తాయారు : ఆచారమంతా, మంటగలిపావోయ్ కాదంటూ

ఆచారి : తందానా !

తాయారు : పెళ్ళాం పిల్లల్ని మోసం చేసీ
దొరసాని పిల్లతో లేచి పోతావా? సైం అంటూ

రీటా : షటప్ !
డోంట్ టాక్, నాన్సెన్సు
ఏమిటీ న్యూసెన్సు
యూ ! తాయారమ్మా ! – అల్లల్లాలా

ఆచారి : పులిహోరైతే తింటావ్ గానీ
ప్రేమలో నైసూ, నీకేం తెలుసూ?

తాయారు : దీనికేం తెలుసూ?

రీటా : నాకే తెలుసూ!

ఆచారి : విడాకు లిచ్చేసి, దీనితోనే, వెళ్ళి పోతానే
వెళ్ళి పోతానే

తాయారు : ఆఁ!
నువ్వు కదిలావంటే, కాళీరూపం చూపిస్తా,
నోరు మెదిపావంటే, కరకర నమిలీ మింగేస్తా!

ఆచారి : Laugh ఇంక నేనూ భయపడ బోనూ
దీన్ని విడిచీ నీతో రానూ
మోటు బాడీ – నాటు లేడీ
వెళ్ళిపో – ఇక – వెళ్ళిపో
రానుపో – నే – రానుపో!
హాయ్! వెళ్ళిపో – ఇక వెళ్ళిపో
రానుపో – నే – రానుపో!

ఆచారి : ఆఁ!

తాయారు : ఊఁ!

ఆచారి : ఆఁ

తాయారు : ఊఁ!

పాట 5

రచన : డా॥ సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల

పల్లవి. క్లారా : మనసు ఉయ్యాల
తనువు జంపాల – మధువు కావాలా
మగువ కావాలా! లేక
మధువూ మగువా కావాలా॥

1 వ చ. : పొంగే వయసు రమ్మంది పొంచి
పొంచీ చేరు కొమ్మంది
నిను పిలిచే నును వయసే కావాలా లేక
నేనే నేనే కావాలా॥

2 వ చ. : నిన్నే కోరు కున్నాను । కన్ను
నీపై వేసి వున్నాను
నిలువెల్లా గిలిగింతలు కావాలా లేక
నేనే నేనే కావాలా॥

పాట 6

రచన : కొసరాజు

పాడినవారు : యల్.ఆర్. ఈశ్వరి

పల్లవి : అమ్మో !
ఓ శమ్మో ఓ శమ్మో తూశావా !
ఓ యబ్బో అబ్బబ్బో విన్నావా !
పాడు పిల్లోడే – పిన్నమ్మా
పెట లాగేడే – వాడూ ॥పాడు॥ ॥ఓ॥
యహో .... యహో !
ఓ హో హో .... ఓ హో హో !

1 వ చ. : సల్ల సల్లగ శెయ్యేసీ
అల్ల రల్లరి శేశేసి
అద్దమంటే – బుగ్గమీద
ముద్దులన్నాడే – వాడూ
రద్ది చేశాడే – పిన్నమ్మా ॥ఓ॥

2 వ చ. : వగల మారీ – సోగ్గాడే
వరసలాడీ – పొయ్యాడే – సూడకుంటే – తాళలేను
ఏడ వున్నాడే – వాడూ
ఎపుడు వస్తాడే – పిన్నమ్మా ॥ఓ॥

సాంకేతిక నిపుణులు

కథ	శ్రీమతి వై. వసంతి
రచన	అప్పలాచార్య
పాటలు	ఆరుద్ర, దాశరధి, డా॥ సి. నారాయణరెడ్డి, వీటూరి. కొసరాజు, అప్పలాచార్య
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	ఎస్.ఎస్. లాల్
సంగీతం	సత్యం
కళ	చలం
నృత్యం	హీరాలాల్
స్టంట్స్	కె. మాధవన్
ఎడిటింగ్	మార్తాండ్
శబ్దగ్రహణం	యస్.పి. రామనాధన్
దుస్తులు	బి. నారాయణరావు
మేకప్	ఎ. రామకృష్ణ, మాధవరావు, నారాయణ
స్టిల్స్	గంగాధరరావు
ప్రెస్‌పబ్లిసిటీ	నవరంగ్
పబ్లిసిటీ	గంగాధర్
కెమేరామెన్	యం.జి.ఆర్. మణి
సహకార దర్శకుడు	కత్తుల గోపాలకృష్ణ
ఎడిటింగ్ సహాయకుడు	ఎస్. గోపాలరెడ్డి
స్టూడియో	గోల్డెన్

విడుదల : ఆంధ్ర, నైజాం, సీడెడ్ :-

పూర్ణా పిక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్

మైసూర్ : సుధా చిత్ర – బెంగుళూరు

కాంతి ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ-2.